# పిల్లల బొమ్మల
# రాజా రామమోహనరాయ్



డా॥ మలయశ్రీ యం.ఎ.,

పిల్లల బొమ్మల

# రాజా రామమోహన రాయ్

(1772 - 1833)




రచన :

డా॥ మలయ శ్రీ యం.ఎ.



స్వాతి బుక్ హౌస్

28-22-20, రహిమాన్ వీధి, అరండల్‌పేట, విజయవాడ - 520 002.

పిల్లల బొమ్మల
**రాజా రమమోహన రాయ్**

రచన :
**డా॥ మలయ శ్రీ** యం.ఎ.,

ముఖచిత్రం :

లోపలి బొమ్మలు :

ప్రచురణ హక్కులు :

28-22-20, రహిమాన్ వీధి,
అరండల్‌పేట, విజయవాడ - 520 002.
సెల్ : 9848082432

టైప్ సెట్టింగ్ :

విజయవాడ - 2.

ముద్రణ :

విజయవాడ - 2.

**వెల : రూ.** 60-00

# మహామనిషి రా జా రా మ మో హ న రా య్

## జ న నం

**బెం**గాలులోని రాధానగర్ అనే చిన్న గ్రామంలో పూల్ ఠాకూరాణి రమాకాంత్ రాయ్ అనే బ్రాహ్మణ దంపతులకు రామమోహనరాయ్ 1772 మే22వ తేదీన జన్మించాడు. ఆ గ్రామం మొదట హుగ్లీ జిల్లాలోనిదైనా తర్వాత అదే జిల్లాలోని అరంబాగ్ ప్రాంతంలో చేరిపోయింది. ఖనకుల్ అనే ప్రఖ్యాత గ్రామం సమీపాన వుంది రాధానగర్.

పూల్ ఠాకూర్ రాణి సుగుణవతి, తెలివిగల గృహిణి. రాయ్ తండ్రి తాతలు ముర్షిదాబాద్ ముస్లిం పాలకులవద్ద ఉద్యోగాలు చేశారు.

## వి ద్యా భ్యా సం

రామ్మోహన రాయ్ ప్రాథమిక విద్య రాధానగర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. అక్కడే ఒక పార్శీ మౌల్వీసాహెబువద్ద పారశీ భాషను కూడా నేర్చుకున్నాడు.



ఆ తర్వాత ఉన్నత విద్యకోసం కొడుకును పాట్నా పంపించాడు రామా కాంత్‌రాయ్. ఆరోజుల్లో ఇస్లాం విద్యాబోధనకు పాట్నా నగరం కేంద్రం. తండ్రి ముస్లిం ప్రభువులదగ్గర ఉద్యోగి కాబట్టి కొడుకునకు సైతం ఆ రాజుల ప్రాపకం లభించే రీతిలో ఇస్లాం విద్య నేర్పించనెంచాడు. దానితో రామ్మోహన్ రాయ్ అరబ్బీ.పార్శీ నేర్చుకున్నాడు. ఖురాన్ చదివాడు.

అరబ్బీ అనువాదంలో లభించిన యూక్లిడ్, అరిస్టాటిల్, మొ॥ యూరోపు తత్త్వవేత్తల రచనలు చదివాడు. అందువల్ల ఆయనలో తార్కిక శక్తి పెంపొందింది.

## దేశకాల పరిస్థితులు

నిజానికి అది భారతదేశ చరిత్రలో అంధకారయుగం. హిదూ రాజుల పరిపాలన ఒక రీతిగా అంతరించింది. ముస్లిం పాదుషాల పరిపాలనకూడా ముక్కలుచెక్కలవుతున్నది.

ఆంగ్లేయ సామ్రాజ్యం స్థిరపడుతున్నది.

కాలదోషం పట్టిన సంప్రదాయాలు సంకెళ్ళుగామారి బాధపెట్టే ఆచారాలు, స్వమత దురభిమానాలు దేశాన్ని కల్లోల పరుస్తున్నవి. జన చైతన్యం చేవచచ్చిపడివుంది. ఇది రామ్మోహన్‌రాయ్ జన్మకాల దేశపరిస్థితి. తన పర అనే భేదభావాలకు చోటీయకుండా సత్య సంశోధనకు పూనుకున్న మహనీయుడాయన.

వివిధ మతాలవారు జీవిస్తున్న ఈ విశాలదేశంలో మత సామరస్యాన్ని సాధించాలంటే అన్ని పక్షాల సిద్ధాంత రాద్ధాంతాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, మంచి ఎందులోవున్నా స్వీకరించాలి – చెడును త్రోసిపుచ్చాలి. అవసరమయితే నూతన సిద్ధాంతాలను రూపొందించి ప్రచారం చేయాలి అనుకున్నాడు. ఆయన అదే పని చేశాడు.

ముస్లిం మత వ్యాప్తితో హిందూమతానికి కొత్తసవాళ్ళు ఎదురైనాయి. హిందూ వైదిక మతాన్ని అంతకు వెయ్యేండ్లకు ముందే జైన బౌద్ధాలు ఎదిరించాయి. విగ్రహారాధనలు లేని వివిధ ప్రకృతి దేవతలను ఆరాధించేది వేదమతం. ఆ తర్వాత పురాణాల ప్రభావంతో వివిధ దేవతల విగ్రహాలు రూపొంది శైవవైష్ణవాలుగా మారింది. వర్ణవ్యవస్థకంటే వేరుగా కుల వ్యవస్థ బిర్రబిగుసుకొంది. పురోహితుల గురువులు రాజులకంటే మిన్నగా జనాన్ని శాసించి – బాధించసాగారు. వారి ధర్మ నిబంధనల్లో స్వార్థ ప్రయోజనం చోటు చేసుకుంది. పురోహితులకు అదొక జీవన విధానం–ఆదాయ మార్గమైంది. ప్రజలకు బ్రతుకు భారమయింది.

జైన బౌద్ధాల ప్రభ తగ్గినా, ఇస్లాం రాకతో హిదువులను ఇదేమని అడిగేవారు ఎదురయ్యారు. వారి కత్తి ధాటిని, వీరి మంత్రబలం అడ్డుకోలేక పోయింది. వారి శూన్యదేవుని మందిరాలు నూతనంగా నిర్మింపబడి, వైభవో పేతాలైన వీరి దేవాలయాల దేవతామూర్తుల శక్తికి ప్రశ్నగా మిగిలాయి. మహర్షుల, సన్యాసుల మహిమలు వట్టిపోయాయి.

అదే సమయంలో హిందూ – ముస్లిం మతాల సమైక్య రూపంగా కబీరు దాసు, గురునానక్ మొదలగు వారు నూతనంగా భక్తిమార్గాన్ని ప్రచారం చేశారు.

ఆంగ్లేయుల రాకతో క్రైస్తవం వ్యాపించి హిందువులకే కాక ముస్లిం లకూ పోటీగా నిలిచింది. అలాంటి పరిస్థితిలో జన్మించి జీవించినాడు మన చరిత్ర పురుషుడు.

## పదహారేళ్ళ వయసులో పరిశోధన

పాట్నా నుంచి రాధానగర్ చేరుకుని ఒక పరిశోధనాత్మక గ్రథం వ్రాయడానికి పూనుకున్నాడు. హిందూ మతంలోని విగ్రహాల పూజలను, ఇతర మూఢాచారాలను పరిశీలించడం అందులోని ప్రధానాంశం. అందులో విమర్శన పాలు ఎక్కువ.

అంతకు క్రితం తాను చదివిన ఇస్లామీ సిద్ధాంతాలకు కూడా ఇది భిన్నం. అప్పటికే అతనికి ముస్లిం సూఫీభక్తితత్త్వం తెలుసు. పైగా ఎనిమిదవ శతాబ్దిలో బస్రాలో హేతువాద ఉద్యమం సాగించిన వాసిల్– బి–అటా, అమిర్ బి. ఉబైద్ ముతజిలా, సిద్ధాంతాలు ఒంటబట్టాయి.



రాయ్ ఈ రచన విషయం తండ్రికి తెల్సింది. ఆయన పుత్రునిపై కోపించి అలాంటి పిచ్చి వ్రాతలు మానుకొమ్మని హెచ్చరించాడు. సత్యాన్వేషణ కోరిక బలీయంగావున్న రామ్మోహన్ తండ్రిమాట పెడచెవిన బెట్టాడు. ఇదేమిటన్న బంధువులతో వాదనకు దిగాడు. కొడుకుధోరణి విపరీతంగా తోచింది రమాకాంత్‌కు. దాంతో ఆయన పుత్ర ప్రేమను దిగమ్రింగుకొని రాయ్‌ను ఇంటినుంచి వెళ్ళిపొమ్మన్నాడు.

శ్రీరామచంద్రునిలా తండ్రి మాటను అక్షరాలా పాటించాడు మన కథానాయకుడు. ఇల్లువిడిచి గమ్యం లేకుడా ఎన్నో ప్రాంతాల్లో తిరిగాడు.

## టిబెట్‌లో

అదే ప్రయాణంలో టిబెట్ చేరాడు. అక్కడ బౌద్ధమతం వ్యాప్తిలో వుంది. అయినా వారు బుద్ధ విగ్రహాలను ఆరాధించేవారు.

ప్రపంచ మతాలన్నీ హిందూ క్రైస్తవ ఇస్లామీలు–– దైవం విశ్వాసం పై ఆధారపడి రూపొందినవే. ఒక్క జైన – బౌద్ధాలు మాత్రం దేవుని నమ్మవు. శీలానికి విలువనిస్తాయి. అహింసకు పట్టం కట్టాయి.

గౌతమ బుద్ధుడు లౌకికమయిన సత్ప్రవర్తనకు విలువిచ్చిననాడే తప్ప ఏనాడూ భగవానుని ఊసు ఎత్తుకోలేదు. తమ సిద్ధాంతాలను ఆచరించ మన్నాడే తప్ప తనను పూజించమనలేదు. ఆంధ్ర నాగార్జునుని మహాయాన బౌద్ధశాఖ బుద్ధ పూజకు నాంది పలికింది. అదే విదేశాలకు



వ్యాపించింది. అసలు సిసలైన బుద్ధబోధ హీనాయాన మత సిద్ధాంతంగా కాంతిహీనమ యింది. రామమోహనరాయ్‌కు టిబెట్ బౌద్ధ పూజలు వింతగా తప్పుగా తోచాయి. అక్కడ ఆచరణకంటే ఆచారాలు, ఆరాధనలు ఎక్కువగా కన్పించాయి. ఇదేమిటని ప్రశ్నించి అక్కడ లామల కోపానికి పాత్రుడయ్యాడు. సత్య సంధులకంటె, సత్త్వ సంపన్నులకంటె, తప్పు నడకలవారికి, చేతకానివారికి కోపమెక్కువ. ఎక్కడికి వెళ్ళినా ఏ సత్యమూ తెలియక మనశ్శాంతి లభించక తిరిగి భాతదేశనికే చేరుకున్నాడు.

## కా శీ లో

హిందూ పండితులకు పట్టుకొమ్మ అయిన కాశీలో కొన్నేండ్లు గడిపాడు. అనేక మంది పండితులను సేవించి వారి సన్నిధిలో సంస్కృత భాషను. హిందూ వేదాంతాన్ని అధ్యనం చేశాడు. మత సిద్ధాంతాల లోతుపాతులు మరింత చక్కగా అర్థం కాగలిగాయి.



అయినా చిత్తశాంతి మాత్రం లభించలేదు. 1803లో రమాకాంత్ రాయ్ మరణించాడు. అది రామ్మోహన్‌పై పెద్ద ప్రభావాన్ని చూపించలేదు. సొంత గ్రామంలో వుండాలనిపించలేదు.

కాశీనుంచి ముర్షిదాబాద్ వెళ్ళాడు. అది తన పూర్వీకులు ఉద్యోగాలు చేసిన ప్రాంతం.

## ముర్షిదాబాద్‌లో మొదటి గ్రంథ రచన

"ఏకేశ్వరోపాసకులకు ఒక కానుక" అనే గ్రంథం పారశీభాషలో రాయ్ అక్కడ రచించారు. దానికి అరబ్బీ లో పీఠిక వ్రాస్తూ ఆయన ఇలా చెప్పాడు!

"నేను ప్రపంచంలోని ఎన్నో మారుమూల ప్రాంతాల్లో, పర్వత ప్రదేశాల్లో తిరిగాను. సృష్టికి కారణం ఏదో ఒక పరమశక్తి వుందనే అందరూ నమ్ముతున్నారు. ఆ మూలతత్త్వానికి విచిత్రమయిన లక్షణాలను అన్వ యింపజేస్తున్నారు. అందులోనూ ఏకాభిప్రాయం లేదు. నిషిద్ధమయినవీ (హరాం) న్యాయసమ్మతమయినవీ (హలాల్) అయిన మత సూత్రాలకు సంబంధించిన వివిధ కార్యకలాపాలను అనుసరించడంలోనూ వారిలో ఏకాభిప్రాయం లేదు. ఈ అనుమానంతో నేనొక నిర్ణయానికి వచ్చాను. దైవాన్ని గూర్చి అన్వేషించడం మానవ సహజ లక్షణం. మానవజాతిలోని వేర్వేరు తెగలవారు ఒక ప్రత్యేక దైవాన్నో, దేవతనో పూజించ డానికి, ఆదేవతలకు కొన్ని ప్రత్యేక శక్తులున్నట్లు భావించడానికీ, విచిత్రమయిన ఆరాధనలను అనుసరించటానికీ, మానవ జాతిలో పెంపోందిన ఒక విధమయిన విపరీత ధోరణే కారణం. ఈ ధోరణి కలగడానికి జాతుల అలవాట్లు, అభ్యాసాలూ కారణాలు."

సత్యాన్వేషి స్వమత పక్షపాతానికి లోనుకాక ప్రతి మతాన్ని న్యాయ దృష్టితో చూడాలని వ్రాస్తూ మూఢాచారాలను, అంధవిశ్వాసాలను గూర్చి ఇలా వివరించాడు.

## రామ్మోన్ హేతువాది

"అలవాట్లు, ఆచారాలు తమపై చూపించే ప్రభావంవల్ల జనం కార్యకారణ సంబంధాలను సరిగా ఆలోచించకుండా గ్రుడ్డిగా నదుల్లో స్నానాలు చేయడం, చెట్లకు మ్రొక్కడం, సన్యసించడం, తాము చేసిన పాపాలకు మత గురువుల ద్వారా పరిహారం కనుక్కోవడంవల్ల పవిత్రత లభిస్తుందని నమ్ముతారు. తాము నమ్ముకొన్న వస్తువుల ప్రభావంవల్ల తమ గురువుల మహిమవల్ల పవిత్రుల మవుతున్నట్లుగా భావిస్తారు. నిజానికి ఆభావాలు తమ ఇష్టానిష్టాలకు తగినట్లు వుంటాయని వారికి తెలియదు. ఆ ఊహా వస్తువుకు అసలు ప్రభావమంటూ ఏదైనా ఉంటే, అది ఒక ప్రత్యేక దేశం యొక్క నమ్మకానికీ, అలవాట్లకూ పరిమితం కాకుండా వుండాలి. వివిధ మతాలను అనుసరిస్తున్న వివిధ దేశాలకు, వ్యక్తులకు సమానంగా వుండి వుండాలి, కాని వాటి ప్రభావాలు వివిధ వ్యక్తులకు అర్హతలబట్టివేరవుతున్నవి. కాని నిజానికి అది దాన్ని నమ్మే వ్యక్తి యొక్క ఇష్టాన్నిబట్టి వుండదు. ఎవరయినా విషాన్ని మిఠాయి అని తిన్నా అది (దాని ప్రభావాన్ని చూపుతుంది) దాన్ని తిన్న వ్యక్తిని చంపుతుంది.

గ్రుడ్డినమ్మకాలను, కార్యకారణ సంబంధం లేక పోవడాన్ని, మూఢ లక్షణాలుగా పేర్కొన్నాడు. గ్రుడ్డి నమ్మకాలంటే గొర్రెదాటు వ్యవహారం., ఎవరేదయినా చెప్పితే అది నిజమా, అబద్ధమా,

అలాంటి విషయం జరగడానికి వీలుందా లేదా, అని ఆలోచన లేకుండా నమ్మేయడం. ఇక కార్యకారణ సంబంధం వివరణ తెల్సుకుందాం. కార్యమనగా పని . ఒక కార్యం చూసి అది అలా జరగడానికి కారణం ఏమైవుంటుందా? అని ఆలోచించి తెల్సుకోవడమే కార్యకారణసంబంధం.



ఉదాహరణకు – అయస్కాంతం ఇనుప ముక్కల్ని ఆకర్షించు కుటుంది. విజ్ఞాని అది వస్తుగుణమని గ్రహిస్తాడు. దానినే అజ్ఞాని మాయగా భ్రమిస్తాడు. అలాగే సున్నం పసుపులో కలిపితే ఎర్రని చందిరం తయారౌ తుంది. సున్నంలో నవాసారం కలిపితే అమోనియా లిక్కర్ అనే ఘాటైన (నర్దిమందు గొట్టాల్లోనిది) వాసన వస్తుంది. తెలియనివారికి మాయలు. తెలిసిన వారికి రసాయన చర్యలు.

## అద్భుతాలు -అబద్ధాలు

మూఢ విశ్వాసాలు వుండడానికి కారణం అజ్ఞానం అన్నాడు రాయ్, అజ్ఞానానికి కారణం అవిద్య. చదవనివా డజ్ఞుండగు, చదివిన సదసద్వి వేక చతురత కలుగున్ – అనిభాగవతంలో వుంది.

వింతల్లో వింతేమిటంటే చదువుకున్నవాళ్ళలో సైతం అనేకమయిన మూఢవిశ్వాసాలుడటం. అతీంద్రియ శక్తులు, అద్భుతాలు అబద్ధాలని భావించాడు రామ్మోహన్. ఈ యోగులు స్వామాలు చూపే మహిమలన్నీ అబద్ధాలని రాయ్ విశ్వాసం. అవి గారడీ గమ్మత్తులని వివేకం కలవారికి ఇట్టే తెల్సి పోతాయని ఇలా వివరించాడు :

మామూలు మనుషులు భ్రమలకు లోనై తమ తెలివికి అంతుపట్టని సంఘటనలను లేదా పనులను చూసినపుడు, అవి అలా జరగటానికి మూలకారణాలను గ్రహించలేనప్పుడు వారు వాటిని అతీంద్రియ శక్తులు లేదా అద్భుతాలు అని అనుకుంటారు. ప్రపంచంలోని పదార్థాలన్నీ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Raja+Ram+Mohan+Roy**

* * *